నీలగిరి నిత్యపద్యం

నడక నేర్పునమ్మ, నడత నేర్పును నాన్న
గురుతు నేర్పు మనకు గురువునెపుడు
మూడు మూర్తులోలె ముగ్గురు మనకును
భవితనిచ్చునట్టి భాగవతులు

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 100 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 7-7-2025 | పేజిలు -8 | వెల: రూ. 5.00




## హింస' డైలాగ్‌లను నేతలు సమర్ధించడం విచారకరం

- నాయకులు ఎలా ఉన్నారో ప్రజలే గమనించాలి
- పుస్తక ఆవిష్కరణలో వెంకయ్య నాయుడు

**హైదరాబాద్ జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** హింసను ప్రోత్సహించే కొన్ని సినిమా డైలాగులను బాహాటంగానే కార్యకర్తలు చెబుతుండడం, కొందరు నాయకులు వారిని సమర్థిస్తుండడం విచారకరమని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. నాయకులు ఎలా ఉన్నారో ప్రజలు గమనించాలని, ఎలాంటి వారి వెంట తిరుగుతున్నామో కార్యకర్తలు కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవుపలికారు. ఆదివారం హైదరాబాద్‌లోని దసపల్లా హోటల్‌లో 'నిరుపమాన దేశభక్తులు పసల కృష్ణమూర్తి, అంజలక్ష్మి' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

-మిగతా 2 లో

# ఇందిరమ్మ ఇళ్లు..
# దేశానికే ఆదర్శం

4.5 లక్షల మంది పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి

### ఏడాదిలోనే పథకానికి రూ.22 వేల కోట్ల ఖర్చు

- వచ్చే మూడేళ్లలో మరెన్నో పథకాలు అందిస్తాం
- పుట్టగతులుండవనే ప్రతిపక్షాల ఆందోళన
- కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయి: భట్టి విక్రమార్క



**మధిర జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఒక్క ఏడాదిలోనే ఈ పథకానికి రూ.22 వేల కోట్లు ఖర్చు చేసి 4.5 లక్షల మంది పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లా మధిరలో ఆదివారం మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లు అధికారంలో ఉన్న వారు 'డబుల్‌బెడ్ రూం' పేరుతో ప్రజలను

-మిగతా 2 లో

# రైతు భరోసా లేదు..
# రైతు రుణమాఫీ లేదు.

### కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరువే..!



- రైతుకు బస్తా ఎరువు ఇవ్వలేని స్థితి ఎందుకుంది..
- 266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు 325 ఎలా అయ్యిందో తేల్చాలి
- ఎరువులను బుక్కేస్తున్న మేతన్నలెవరో తేల్చాలి:
- కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్ జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలో ఎరువుల కొరత నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రైతు భరోసా లేదు.. రైతు రుణమాఫీ లేదు.. కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరువొచ్చిందని అన్నారు.మీరు అడిగినట్టు ఆధార్ కార్డులు ఇచ్చినా, రైతుకి కనీసం బస్తా ఎరువు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఎందుకుందని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఎందుకుందో

-మిగతా 2 లో



## అమెరికాలో మస్క్ కొత్త రాజకీయ పార్టీ

- ది అమెరికా పార్టీ' ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన
- ప్రజలు కోల్పోయిన స్వాతంత్ర్యాన్ని తిరిగి వెనక్కి తీసుకొస్తానని ప్రకటన

**వాషింగ్టన్** అగ్రరాజ్యం అమెరికాలో మరో కొత్త పార్టీ అవతరించింది. రిపబ్లికన్, డెమొక్రాట్లకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. అపర కుబేరుడు, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ నూతన రాజకీయ పార్టీని ఏర్పాటుచేశారు. ట్రంప్ కలల బిల్లు అయిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'ను ఆమోదించిన మరుక్షణమే తాను రాజకీయ పార్టీని ఏర్పాట్లు చేస్తానని మస్క్ ప్రకటించిన విషయం తెలిసిందే. బిగ్ బ్యూటీఫుల్ బిల్లును అమెరికా ఉభయ సభలు ఆమోదించడం, ట్రంప్ ఆ బిల్లుపై సంతకం చేయడం, అది చట్టం రూపం దాల్చడం జరిగిపోయాయి. దీంతో 'ది

-మిగతా 2 లో



## బీజేపీ, నితీశ్‌కుమార్ బీహార్‌ను నేరాలకు అడ్డాగా మార్చారు

- ఇప్పుడు బీహార్ దోపిడీ, కాల్పులు, హత్యల నీడలో ఉంది
- నేరాలను నిర్మూలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం

**పట్నా జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీజేపీ పైనా, బీహార్ లోని నితీశ్ కుమార్ ప్రభుత్వంపైనా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. బీహార్ రాజధాని పట్నాలో ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యపై రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. నితీశ్ కుమార్, బీజేపీ కలిసి రాష్ట్రాన్ని గూండాల రాజ్యంగా మార్చాయని మండిపడ్డారు.ఇప్పుడు బీహార్ దోపిడీ, కాల్పులు, హత్యల నీడలో ఉందని, రాష్ట్రంలో నేరాలు జరగడమనేది సాధారణంగా మారిపోయిందని

-మిగతా 2 లో




## శ్యామాప్రసాద్ ఆశయాలను అమలుచేస్తున్న మోదీ ప్రభుత్వం

- 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ముఖర్జీ ఆకాంక్షలే
- దళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి

**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆలోచనలను, ఆశయాలను, ఆకాంక్షలను బీజేపీ తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ముఖర్జీ ఆకాంక్షలకు అనుగుణంగా వాజ్ పేయి ప్రభుత్వం అణ్వాయుధాలను సమకూరిస్తే... 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలను నరేంద్రమోదీ నెరవేర్చారని పేర్కొన్నారు. దేశ స్వాలంబన కోసం

-మిగతా 8 లో




# స్పెషల్ పేరుతో నిలువు
# దోపిడి చేస్తున్న ఆర్టీసీ


### - పల్లె వెలుగు బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు

- సీటింగ్, స్పీడ్ కెపాసిటీ మార్చకుండా ప్రయాణికుల జేబులకు చిల్లు
- సాధారణ బస్సు ఛార్జీల కంటే ఎక్కువ ఛార్జీలు వసూలు
- ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా, ఆర్థికంగా కూడా నష్టం
- ఛార్జీల పెంపుపై ప్రయాణికుల ఆగ్రహం

**హైదరాబాద్,జులై 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టీజీఆర్టీసీ) బస్ పాస్ ఛార్జీలను భారీగా పెంచింది. పెరిగిన చార్జీలు అన్ని వర్గాల ప్రయాణికులపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా రోజూ బస్సుల్లో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులపై ఈ ధరల పెంపు తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచిన యాజమాన్యం, ఆర్డినరీ బస్సులకు

-మిగతా 2 లో





"నీలగిరి ఎక్స్ ప్రెస్" ప్రత్యేక కథనం

# స్పెషల్ పేరుతో నిలువు దోపిడి చేస్తున్న ఆర్టీసీ






(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్ బోర్డులు తగిలించి ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతోంది. ఆర్టీసీని నష్టాల నుంచి గట్టెక్కించాల నే లక్ష్యంతో డీజిల్ సెస్, టోల్ చార్జీ ,చిల్లర సర్దుబాటు పేరు తో సుమారు 22శాతం చార్జీలు పెంచింది. అది చాలదన్నట్టు ఆర్డినరీ బస్సులను ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడుపుతోంది. స్టాప్ లేకు న్నా బస్సును నిలిపి అధిక చార్జీ వసూలు చేస్తుండగా, ప్రయాణికులు ఆర్థిక నష్టానికి, అసౌకర్యానికి గురవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లో ఇదే పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రంగ సంస్థ ఆర్టీసీ... స్పెషల్ పేరుతో ప్రయాణికులను నిలువుదోపిడీ చేస్తోంది. ఊరెళ్తున్నవారి జేబులకు కన్నం పెడుతోందన్న విమర్శలు వస్తున్నాయి. ఎప్పుడూ లేని విధంగా ఛార్జీల ను పెంచి సాధారణ ప్రయాణికులను బెంబేలెత్తిస్తోంది. సాధారణ ఛార్జీలపైనా ఏకంగా 22శాతంకు పైగా ఛార్జీలు పెంచి వసూళ్లు చేస్తోందని ప్రయాణికులు ఆరోపిస్తున్నా రు. ఒక్కో ఏరియాకు ఒక్కో పర్సంటేజ్ పెట్టినట్టు గా తెలుస్తోంది..రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

**- ఆర్డినరీ బస్సులు.. ఎక్స్‌ప్రెస్ బస్సులుగా**

ఆర్డీనరీ బస్సుల్లో సీటింగ్ మార్చకుండా, వేగం పెంచకుండా ఎక్స్‌ప్రెస్ బోర్డు తగిలించి నడుపుతున్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సులు అన్ని స్టేజీల వద్ద నిలపకపోవడంతో ఆ రూట్లలో ఉండే గ్రామీణ ప్రాంత ప్రజలు చివరికి ఆటోలను ఆశ్రయిస్తున్నారు. యాదగిరిగుట్ట, జనగాం, సంగారెడ్డి, నల్లగొండ, వరంగల్, ఉప్పల్, జహీరాబాద్, హన్మకొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, తిరుమలగిరి, హైదరాబాద్ ప్రధాన పట్టణాలకు ఎక్స్‌ప్రెస్ బస్సులు 50కి పైగా వెళ్తున్నాయి. అవి ఆర్డినరీ బస్సులు కావడంతో వేగంగా వెళ్లడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు. పల్లె వెలుగు బస్సుకు ఎక్స్‌ప్రెస్ పేరుతో అధిక చార్జీ వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. అయితే దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు ఎక్స్‌ప్రెస్ బస్సులకు బదులు సూపర్ లగ్జరీ సర్వీసులవైపే మొగ్గు చూపుతున్నారు.

**- బస్ పాస్ ధరలు..**

ఇప్పటివరకు నెలకు రూ.1,150గా ఉన్న ఆర్డినరీ పాస్ ధరను రూ.1,400కు పెంచారు. ఇది సుమారుగా 22 శాతం పెరుగుదల కావడం గమనార్హం. అదే విధంగా.. మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ ధరను రూ.1,300 నుంచి రూ.1,600కు, మెట్రో డీలక్స్ పాస్‌ను రూ.1,450 నుంచి రూ.1,800కు పెంచారు. అంతేకాకుండా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉపయోగించే గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలు కూడా పెరిగాయి. రోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఉద్యోగులు నెలలో సాధారణంగా బస్ పాస్‌పై ఆధారపడుతుంటారు. వారికి నెలవారీ ఖర్చు రూ.250-400 వరకు పెరగడం వల్ల వారి బడ్జెట్‌పై ప్రభావం చూపుతుంది. విద్యార్థులకూ ఇది పెద్ద షాక్. విద్యా సంస్థలకు వెళ్లే చాలా మంది విద్యార్థులు తక్కువ ఖర్చుతో ప్రయాణించేందుకు బస్ పాస్‌పై ఆధారపడతారు. పాస్ ధరలు పెరగడంతో వారిపై కూడా అదనపు భారం పడుతోంది. ప్రభుత్వం బస్ పాస్ చార్జీలు పెంచటంతో మధ్యతరగతి, పేద వర్గాలవారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**- గ్రామాలకు బస్సులు కరువు**

కరోనా సమయంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను నిలిపిన సంస్థ కొన్ని ప్రాంతాలకు నేటికీ బస్సులను పునరుద్ధరించలేదు. దీంతో ఆయా రూట్లలో ఉన్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో అధిక చార్జీ చెల్లిస్తూ, భద్రతలేని ఆటోల్లో ప్రయాణిస్తున్నారు. ఇక ఆర్డినరీ బస్సులను ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడపడంతో పట్టణ ప్రాంతాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బస్ పాస్ ఉంటే ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ప్రయాణించడానికి వీలు లేదు. అంతేగాక అన్ని స్టేజీల వద్ద బస్సు నిలవదు. దీంతో చాలా మంది విద్యార్థులు బస్ పాస్ తీసుకోవడం మానేశారు.

### ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డు తగిలిస్తున్నారు

**కొమరయ్య, ప్రయాణికుడు, కొండమడుగు**



హైదరాబాద్ రూట్‌లో ఆర్డినరీ బస్సులను ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడుపుతున్నారు. అందుకు ఎక్కువ చార్జీ వసూలు చేస్తున్నారు. సీటింగ్ , స్పీడ్ కెపాసిటీ అయిన మార్చండి

### మహిళలకు ఫ్రీ బస్సుల పేరుతో అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు

**- మౌనిక , ప్రయాణికురాలు , సికింద్రబాద్**



రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఫ్రీ బస్సుల పేరుతో స్పెషల్ ఎక్స్ ప్రెస్ అని ఆర్డనర్ బస్సులు ఎక్స్ ప్రెస్ బస్సులు గా బోర్డ్ తగిలించి దోపిడి చేస్తున్నారు. ఆది సరిపోదు అన్నట్లు చార్జీలు కూడా పెంచారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే పల్లె వెలుగు బస్సులు ఇప్పుడు హైదరాబాద్ రూట్లో స్పెషల్ పేరుతో తిరుగుతున్నాయి దీంతో ప్రయాణికులు అటోలను, ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ వెంటనే పెంచిన ధరలను తగ్గించి, స్పెషల్ పేరుతో నడుస్తున్న బస్సులను సీటింగ్, స్పీడ్ కెపాసిటీ, పెంచాలి.

## హిమాచల్ ప్రదేశ్‌కు రెడ్ అలర్ట్



**సిమ్లా-జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హిమాచల్ ప్రదేశ్‌లో పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. కాంగ్రా, సిర్మోర్ మరియు మండి జిల్లాల్లోని పలు ప్రదేశాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని స్థానిక వాతావరణ శాఖ ఆదివారం ప్రకటించింది. వచ్చే 24 గంటల్లో చంబా, కాంగ్రా, మండి, సిమ్లా మరియు సిర్మోర్‌లోని ఐదు జిల్లాల్లో వరద ముప్పు ఉందని హెచ్చరించింది. ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా మరియు కులు జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో 176 సహా 240 రహదారులు మూసుకుపోయాయని అన్నారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలతో నీటి ఎద్దడి, నిర్మాణాలు, పంటలు, అత్యవసర సేవలకు ఆటంకం కలగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది.

## ఇజ్రాయిల్ దాడుల్లో 33మంది పాలస్తీనియన్లు మృతి



**గాజా -జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇజ్రాయిల్ దాడుల్లో 33మంది పాలస్తీనియన్లు మరణించినట్లు ఆస్పత్రి వర్గాలు ఆదివారం ప్రకటించాయి. శనివారం 100కు పైగా లక్ష్యాలపై దాడులు చేపట్టినట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. ఇజ్రాయిల్ వైమానిక దాడులు గాజాసిటీలోని రెండు నివాసాలను లక్ష్యంగా చేసుకున్నాయని 20 మంది మరణించగా, 25మంది గాయపడినట్లు షిఫా ఆస్పత్రి డైరెక్టర్ మొహమ్మద్ అబుసెల్మియా పేర్కొన్నారు. ప్రస్తుతం షిఫా ఆస్పత్రి ఈ ప్రాంతంలో వైద్య సేవలు నిర్వహిస్తోంది. దక్షిణ గాజాలోని మువాసీపై జరిపిన దాడుల్లో 13మంది మరణించారు. నిరాశ్రయులైన అనేకమంది ప్రజలు ఈ ప్రాంతంలో తాత్కాలిక గుడారాల్లో నివసిస్తున్నారని ఖాన్‌యూనిస్‌లోని నాజర్ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు.. దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

మోసం చేశారని ఆరోపించారు.ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా తాను, సహచర మంత్రులమంతా ధృడసంకల్పంతో పనిచేస్తున్నామని తెలిపారు. రానున్న మూడున్నరేళ్లలో మరిన్ని అద్భుతమైన పథకాలు తీసుకువస్తామని చెప్పారు. తాము రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేస్తూ గత పాలకులు చేసిన అప్పులు చెల్లిస్తూనే సంక్షేమాన్ని, అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో తమకు పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాలు అందోళన చెంది కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తాము ప్రజల కోసం నిటారుగా నిలబడతామని ఆయన పేర్కొన్నారు.

## హింస' డైలాగ్‌లను నేతలు సమర్థించడం విచారకరం

(మొదటి పేజీ తరువాయి)

స్వాతంత్ర్యోద్యమం కోసం తమ యావదాస్తిని, జీవితాలను అంకితం చేసిన పసల కృష్ణమూర్తి, అంజలక్ష్మి దంపతులు మహనీయులని కొనియాడారు.ఆ దంపతుల జీవితం ఆదర్శనీయమని.. వారి జీవితాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత రాజకీయాలు సాగుతున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. నాయకత్వమంటే అధికారం, అజమాయిషీ చలాయించడం కాదని.. బాధ్యతతో వ్యవహరించడమని చెప్పారు. నాయకుడికి క్యారెక్టర్ (గుణం), కెపాసిటీ (సామర్థ్యం), క్యాలిబర్ (యోగ్యత), కాండక్ట్ (నడత) అనే నాలుగు 'సీ'లతో కూడిన ఉత్తమ లక్షణాలు ఉండాలని హితవు పలికారు. క్యాష్ (డబ్బు), కమ్యూనిటీ (వర్గం), క్యాస్ట్ (కులం), క్రిమినాలిటి (నేరచరిత్ర) అనే నాలుగు 'సీ'లను కలిగిన వారితో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో పుస్తక రచయితలు గాదం గోపాలస్వామి, తిప్పిరిశెట్టి వెంకట రంగనాయకులుతో పాటు పసలకృష్ణమూర్తి మనుమరాలు వీణ, ఏపీ ఎమ్మెల్సీ మండలి బుద్ధప్రసాద్, ఐఏఎస్ రాజమౌళి పాల్గొన్నారు.

## రైతు భరోసా లేదు.. రైతు రుణమాఫీ లేదు..

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు వివరించాలని డిమాండ్ చేశారు. 266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు 325 ఎలా అయ్యిందో రైతులకే కాదు రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలన్నారు. ఈ బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తుంది ఎవరని ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరత ఎవరి వల్ల ఏర్పడుతుందో, ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మేతన్నలు ఎవరో వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు

## అమెరికాల్లో మస్క్ కొత్త రాజకీయ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా పార్టీ' ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.అమెరికాలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదని, ప్రజలకు స్వేచ్ఛ ఇచ్చేందుకే పార్టీ ఏర్పాటు చేశానని ఎలాన్ మస్క్ అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'మీరు కొత్త రాజకీయ పార్టీని కోరుకుంటున్నారు. అది మీకు లభిస్తుంది. ఈ రోజు మీకు మీ స్వేచ్ఛను తిరిగి ఇవ్వడానికి అమెరికా పార్టీ ఏర్పడింది' అని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన సూచనలకు సానుకూలంగా స్పందించిన మస్క్, ఎక్స్ వినియోగదారుల నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో ఈ నీర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## బీజేపీ, నితీశ్‌కుమార్ బీహార్‌ను నేరాలకు అడ్డాగా మార్చారు

(మొదటి పేజీ తరువాయి)



రాహుల్‌గాంధీ విమర్శించారు. నేరాలను నిర్మూలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. రాష్ట్ర పౌరులను రక్షించలేని పార్టీకి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలెవరూ ఓటు వేయొద్దని సూచించారు. దారుణాలను, దోపిడీలను పూర్తిగా నిర్మూలించి, పురోగతివైపు అడుగులు వేసే సమయం బీహార్‌కు వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేసే ఓట్లు కేవలం ప్రభుత్వ మార్పు కోసమేగాక రాష్ట్రాన్ని రక్షించడానికి ఉపయోగపడతాయనే విషయాన్ని ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. కాగా పట్నాలోని గాంధీమైదాన్ ఠాణా పరిధిలోగల రామ్‌గులాం చౌక్ పనాష్ హెూటల్ సమీపంలో గోపాల్ ఖేమ్కా దారుణహత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి 11.40 గంటల సమయంలో తన ఇంటికి చేరుకున్న ఆయన కారు దిగుతుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో ఖేమ్కా అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ హత్య బీహార్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. దీనిపై ఆర్జేడీ కీలక నేత తేజస్వి యాదవ్ స్పందించారు. దుండగులు గోపాల్ ఖేమ్కాను పట్నా నడిబొడ్డున హత్యచేస్తే.. అక్కడికి పోలీసులు చేరుకోవడానికి రెండు గంటల సమయం పట్టిందని విమర్శించారు. ఆరేళ్ల క్రితం వ్యాపారవేత్త ఖేమ్కా కుమారుడిని ఇదేవిధంగా హత్యచేస్తే ఇప్పటికీ ఆ హంతకులను అరెస్టు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.

## 2025 జూలై 7, సోమవారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
**మాసం:** ఆషాఢమాసం (అమాంత)
**పక్షం:** శుక్లపక్షం
**తిథి**
**ద్వాదశి:** జూలై 6, రాత్రి 10:25 నుండి జూలై 7, రాత్రి 8:45 వరకు
**త్రయోదశి:** జూలై 7, రాత్రి 8:45 నుండి జూలై 8, సాయంత్రం 7:12 వరకు
**నక్షత్రం**
**అనూరాధ:** జూలై 6, ఉదయం 2:01 నుండి జూలై 7, ఉదయం 12:37 వరకు
**జ్యేష్ఠ:** జూలై 7, ఉదయం 12:37 నుండి జూలై 8, ఉదయం 11:15 వరకు
**శుభ సమయాలు**
**బ్రహ్మ ముహూర్తం:** ఉదయం 4:13 -5:01
**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 11:56 - 12:48
**అశుభ సమయాలు**
**రాహుకాలం:** ఉదయం 7:26 - 9:07
**యమగండం:** మధ్యాహ్నం 10:42 - 12:16
**దుర్ముహూర్తం:** ఉదయం 12:19 - 1:11
**వర్జ్యం:** మధ్యాహ్నం 5:13 - 6:49

# రసాయన రహిత వ్యవసాయంతో నేల ఆరోగ్యం పదిలం



- మితిమీరి వాడే ఎరువులతో క్షీణిస్తున్న భూసారం.
- పర్యవేక్షణ లోపిస్తే పంట భూములు కలుషితం అయ్యే అవకాశం.
- సాగు రసాయనాలతో భావితరాల భవిష్యత్తుకు పెను ప్రమాదం.
- కెమికల్ ఫెర్టిలైజర్స్ కు ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్న వ్యవసాయ శాఖ.

రాష్ట్రంలో ఖరీఫ్ పంటల సాగు ఊపందుకున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుండి రావాల్సిన యూరియా సకాలంలో రాని కారణంగా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఏ ఇద్దరు రైతులు కలిసినా యూరియా లభ్యత గురించే చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పంట భూములలో రసాయనిక ఎరువుల వాడకంపై అందరి దృష్టి మల్లుతుందని తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రసాయనిక ఎరువుల వినియోగంలో తీసుకు రావలసిన మార్పుల గురించి నీలగిరి ఎక్స్ప్రెస్ తో ముచ్చటించారు.

**ఎరువుల వాడకంలో నియంత్రణ అవసరం:**


- ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించిన 2021-22 నివేదిక ప్రకారం సౌత్ జోన్ లో తెలంగాణ తో పాటుగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు మొదలగు రాష్ట్రాలు ఉండగా సగటున హెక్టారుకు వినియోగిస్తున్న ఎరువుల మోతాదులో తెలంగాణ రాష్ట్రం 283.4 కే.జి లతో మొదటి స్థానంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ 233.2 కేజీ లు, తమిళనాడు 190.1 కేజీ లతో రెండవ మరియు మూడవ స్థానాలను నిలిచాయి. కాగా ఇదే ఏడాది దేశంలోనే అన్ని రాష్ట్రాల సగటు ఎరువుల వినియోగం హెక్టారుకు కేవలం 146.7 కేజీలు ఉండగా తెలంగాణ రాష్ట్ర సగటు 283.4 కే.జి లు ఉండటంతో సమస్య తీవ్రత కంటికి అద్దం పట్టినట్లుగా కనిపిస్తుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, మరియు వ్యవసాయ శాఖ యంత్రాంగం వెంటనే అప్రమత్తమై క్షేత్రస్థాయిలో చేపట్టిన రైతు అవగాహన కార్యక్రమాల ఫలితంగా 2023-24 వ సంవత్సరం నాటికి తెలంగాణ రాష్ట్ర సగటు ఎరువుల వినియోగాన్ని హెక్టారుకు 220 కేజీల కు తగ్గించడం లో అధికారులు సఫలం అయ్యారు. అయినప్పటికీ ఇది దేశ సగటు కన్నా గణనీయంగా అధికంగా ఉండటం గమనించాల్సిన విషయమే.
- మితిమీరిన రసాయన ఎరువుల వాడకం వల్ల నేల కాలుష్యంతో పాటుగా, యూట్రోఫికేషన్ ప్రక్రియ ద్వారా నీటి వనరుల సైతం కాలుష్యం చెందే ప్రమాదం పొంచి ఉంది.
- ఎరువుల వాడకం శృతి మించితే భవిష్యత్తులో సారవంతమైన భూములు సైతం నేల కాలుష్యం కారణంగా బీడు బారిపోయే ప్రమాదం పొంచి ఉంది.

**పర్యావరణహితమైన ఎరువుల వినియోగం పెరగాలి**

- సాధారణంగా ఎరువుల వినియోగ సామర్థ్యం అనేది నేల రకాన్ని బట్టి మారుతుంది. ఉదాహరణకు యూరియా విషయంలో వినియోగ సామర్థ్యం నేల రకాన్ని బట్టి కేవలం 20% నుండి 50% మాత్రమే ఉంటుంది. అంటే దాదాపు మనం పంటలకు వేస్తున్న యూరియాలో సగటున 50% నత్రజని వృధాగా మారి కాలుష్యానికి కారణమవుతుంది.
- ఈ వృధాను అరికట్టే దిశగా ప్రస్తుతం మార్కెట్లో ఫోర్టిఫైడ్, నానో టెక్నాలజీ, నీం కోటెడ్ యూరియా, వంటి నూతన శాస్త్ర పరిజ్ఞానంతో రూపొందించిన ఎరువులను వివిధ కంపెనీలు అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. ఈయొక్క కొత్తతరం ఎరువుల వినియోగ సామర్థ్యం అధికంగా ఉండటంతో పాటు, పర్యావరణహితంగా ఉండటంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ వీటి వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది.
- అలాగే పర్యావరణహితమైన జీవ ఎరువుల వినియోగం ప్రోత్సహించడం ద్వారా రైతులు రసాయన ఎరువుల మీద ఆధారపడటాన్ని తగ్గించే దిశగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేస్తున్నారు.
- వివిధ కంపెనీలు చేసే బ్రాండ్ మార్కెటింగ్ ప్రచారాల వల్ల కృత్రిమ ఎరువుల కొరత ఏర్పడకుండా చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2022 లో తీసుకొచ్చిన "వన్ నేషన్ వన్ ఫెర్టిలైజర్" పాలసీలో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని కంపెనీలు కూడా "భారత్ ఫెర్టిలైజర్" బ్రాండ్ తో ఎరువులు అమ్మాలని నిర్ణయించింది.

దేశంలో రసాయన ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా చేపడుతున్న వివిధ కార్యక్రమాల వల్ల దేశంలో సగటు ఎరువుల వినియోగశాతం తగ్గడం శుభ పరిణామం. 2020-21 లో హెక్టారుకు 160.1 కేజీ గా ఉన్న దేశ సగటు ఎరువుల వినియోగం 2021-22 లో 146.7 కు తగ్గగా, 2023-24 నాటికి 139.81 కేజీ లకు తగ్గడం, అలాగే రాష్ట్రం లో ఎరువుల సగటు వినియోగం 2021-22 లో ఉన్న 283.4 కే.జి ల నుండి 2023-24 నాటికి 220 కేజీల కు తగ్గడం దేశంలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**వ్యాస కర్త:**
**రాజ్ కుమార్ బాదావత్**
**రాష్ట్ర అధ్యక్షుడు**
**తెలంగాణ ఏఈఓ ల ఐక్య వేదిక.**



# డ్రైనేజీ పొంగి ప్రజలకు ఇబ్బంది

### ఎల్లమ్మ చెరువు వద్ద సమస్యపై స్పందించిన కార్పొరేటర్



**ప్రగతినగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద మ్యాన్‌హోల్ నుండి డ్రైనేజీ నీరు పొంగి రోడ్డు మీద ప్రవహించడం వల్ల స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎల్లమ్మ చెరువు ప్రక్కన 16 ఫీట్ల డ్రైన్ పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనుల సమయంలో డ్రైనేజీ పైప్ లైన్ డ్యామేజ్ కావడంతో నీరు పొంగి రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది. ఇప్పటికే ఇటాచి యంత్రంతో మరమ్మత్తు పనులు ప్రారంభించాం. సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించాం" అని తెలిపారు.

**ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు**

పరిసర ప్రాంతాల నుండి వచ్చే మురుగు నీరు ఎల్లమ్మ చెరువులో కలవకుండా దారి మళ్లించే పనులు జరుగుతున్నాయని, పైప్ లైన్ పూర్తయిన తర్వాత చెరువు శుభ్రంగా ఉండి దోమల బెడద, దుర్వాసన వంటి సమస్యలు తొలగిపోతాయని కార్పొరేటర్ వివరించారు.
కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు గౌడ్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# శివుని ఆలయ భూమి పూజలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
128 డివిజన్ భగత్ సింగ్ నగర్ పరిధిలోని దోబీ ఘాట్ ప్రాంతంలో నిర్మించనున్న శివుని ఆలయ భూమి పూజ కార్యక్రమం శ్రద్ధాభక్తులతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానంపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆధ్యాత్మికతకు కేంద్రబిందువుగా నిలిచే ఆలయాలు సమాజానికి శాంతి, సానుభూతి, సాన్నిహిత్యాన్ని కలిగిస్తాయి. భగత్ సింగ్ నగర్‌లో శివుని ఆలయ నిర్మాణం ప్రజల ఆధ్యాత్మిక అభిరుచికి ప్రతిబింబం" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ ప్రెసిడెంట్ కొండల శ్రీనివాస్ రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి. లక్ష్మారెడ్డి, దోబీ ఘాట్ ప్రెసిడెంట్ సోమశేఖర్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, కమిటీ సభ్యులు బాలయ్య, పురుషోత్తం, వీరయ్య, శ్రీ వీరాంజనేయ ఆలయ కమిటీ ప్రెసిడెంట్ వరదరాజు, 128 డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, అశోక్, మహిళా నాయకురాలు శివకుమారి, మంజు, ఉమా, శారద, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతుల ప్రత్యేక పూజలు



**అచ్చంపేట, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉమామహేశ్వర దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, సిబిఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డా. అనురాధ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఈవో శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. తీర్థప్రసాదం, ఆశీర్వచనాలు పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందించి, అర్చకులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# మహేంద్ర మేదరి సంఘంలో పాతకోటి లింగంకు కీలక పదవి

- రాష్ట్ర సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక



**కొండపాక, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాతకోటి లింగంను మహేంద్ర మేదరి సంఘం రాష్ట్ర కమిటీలో సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. వరంగల్ పట్టణంలో ఆదివారం జరిగిన రాష్ట్ర మహాసభలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ, "నాపై నమ్మకంతో పదవి ఇచ్చిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు. మహేంద్ర కుల అభివృద్ధి కోసం ప్రతి కార్యక్రమంలో పాల్గొని నా బాధ్యతను నెరవేర్చుతాను" అని తెలిపారు. తనకు పదవి రావడంలో తుమ్మల శ్రీనివాస్ సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. వెంకట రాముడు, జోగ్రిగల శ్రీనివాస్, కోన శేఖర్, పాతకోటి ఉమా, ప్యారసాని రమాకాంత్, సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులకు లింగం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం





● అంజయ్య యాదవ్

**యాచారం జూలై 06(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్ర మాజీ మంత్రి జన్ సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు యాచారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహిస్తారు . యాచారం లో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ తో కలిసి యాచారం బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సంధ్బంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... ఒకే దేశం ఒకే చట్టం ఒకే ఎన్నిక ఉండాలని ఆనాడే శ్యాం ప్రసాద్ ఆలోచన చేశారని అన్నారు .డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అయినా వేసిన సిద్ధాంతం వల్ల నేడు భారత దేశం నరేంద్ర మోడీ నాయకత్వం లో అన్ని రాష్ట్రాలలో బిజెపి బలంగా ఉందని అన్నారు . జనసంఘ్ స్థాపించి ప్రజలకోసం పోరాడారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకోసం పార్టీ నాయకులందరూ పని చేయాలని పిల్పునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగికర్ రమేష్, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్,మండల ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, ఉపాధ్యక్షులు నారిమల్ల రమేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు బూత రాజు నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు వల్లముల బాల్ రెడ్డి, నాయిని పాండు రెడ్డి, ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, కుంచారం సందీప్ రెడ్డి,రమేష్ ముదిరాజ్, గుడాల వెంకటేష్, లింగం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి



**నాగర్ కర్నూల్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అఖండ భారతం కోసం తన జీవితాన్ని అర్పించిన జన సంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఆర్టికల్ 370 రద్దు పోరాటంలో ప్రాణత్యాగం చేసిన ఈ మహనీయుని సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సుధాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, “1901 జూలై 6న కలకత్తాలో జన్మించిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు దేశం, ధర్మం, సంస్కృతి పట్ల అపార గౌరవం కలిగి, జాతీయవాదానికి స్ఫూర్తిగా నిలిచారు. విద్య, రాజకీయాలు, సమాజం, సంస్కృతి రంగాల్లో విశేష కృషి చేశారు” అని తెలిపారు.

**రాజకీయ జీవితంలో విశిష్ట స్థానం**
1929లో బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా, 1934%-%38 మధ్యకాలంలో కలకత్తా విశ్వవిద్యాలయానికి అతి పిన్న వయస్కుడిగా వైస్ ఛాన్సలర్ గా సేవలందించారు. 1953 జూన్ 23న ఆర్టికల్ 370 రద్దు పోరాటంలో అసువులు బాసారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సెక్రటరీ చందు, తాడూర్ మండల అధ్యక్షులు సుదర్శన్, టౌన్ మాజీ అధ్యక్షులు ఎ. రాము, సీనియర్ నాయకులు యాదగిరి రావు, సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టౌన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, బొట్టు శ్రీను, ఉపాధ్యక్షులు బాలరాజు, నాయకులు సూరిబాబు, జాజాల పరుశురాము, సంజయ్, బ్రహ్మం, కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్లలో రౌండ్ టేబుల్ సమావేశం

● జులై 9 సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ప్రజా సంఘాల పిలుపు




**దామరచర్ల, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రంలోని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వినోద్ నాయక్, సిపిఐ మండల కన్వీనర్ ఉదయ్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి దయానంద్ పాల్గొన్నారు. గ్రామపంచాయతీ హమాలీ, భవన నిర్మాణ కార్మికులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా సవరించేందుకు ప్రయత్నిస్తోంది. ఇది రైతులు, కూలీలు, ఔట్సోర్సింగ్ కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతుంది” అని ఆందోళన వ్యక్తం చేశారు.

**జులై 9 సార్వత్రిక సమ్మెకు పిలుపు**
ఈ నేపథ్యంలో జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, కళాకారులు, కవులు, సామాజిక వాదులు, రైతులు, కూలీలు అందరూ రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిఐటియు నాయకులు, లింగా నాయక్, జైలు, అక్కెనపల్లి సైదులు, ఎం. సైదులు, ఎస్కె సుభాని తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన ఐక్యత ఉచిత కంటి వైద్య శిబిరం

● సంకిరెడ్డి సేవా కార్యక్రమాన్ని ప్రశంసించిన డా. రమ్య



**కల్వకుర్తి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో కొనసాగుతున్న సంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం రెండవ రోజుకు చేరుకుంది. ఈ శిబిరాన్ని సందర్శించిన ప్రముఖ గైనకాలజిస్ట్ మానవతా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డా. రమ్య మాట్లాడుతూ, “పేదల కంట్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న నాయకుడు సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు” అని అభినందించారు. కంటి శస్త్ర చికిత్సలతో పాటు ఉచిత అద్దాల పంపిణీ కూడా జరుగుతోంది. ప్రతి ఒక్కరి కంటి సమస్యకు పరిష్కారం చూపేలా శిబిరం కొనసాగుతోంది. ప్రజలతో మాట్లాడిన డా. రమ్య, చికిత్స అవసరాలను వివరించి, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవతా ఫౌండేషన్ సభ్యులు సందీప్, ప్రవీణ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జైపాల్ రెడ్డి, యూసఫ్, రఘు, గణేష్, రమేష్ నాయక్, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ, మహేష్, భాస్కర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాదశి సందర్భంగా వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ మార్గదర్శనంలో, అవునూరి వరప్రసాద్, శివలీల గార్ల సహకారంతో 20 నిరుపేద మహిళా కుటుంబాలకు సుమారు 12 వేల రూపాయల విలువైన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, “సమాజంలో సేవా భావాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు క్లబ్ కట్టుబడి ఉంది” అని తెలిపారు.

# కరీంనగర్‌లో ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి

●తీగల గుట్టపల్లిలో మొక్కలు నాటుతూ ఘన నివాళి



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని తీగల గుట్టపల్లి రెవెన్యూ కాలనీలో మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కైలాస నవీన్, కవ్వంపల్లి, రవీందర్, శ్రవణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్‌కి భారత రత్న ఇవ్వాలి

● ఎస్సీఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా డిమాండ్



**ఆమనగల్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బహుముఖ ప్రజ్ఞాశాలి, మచ్చలేని రాజకీయ జీవితం గడిపిన దళిత నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్‌కి భారత రత్న ఇవ్వాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి (ఎస్సీఆర్పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం విట్టయిపల్లి గ్రామంలో జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ, “చిన్నతనంలో కులవివక్ష, అంటరానితనం అనుభవించినప్పటికీ, మొక్కవోణీ దీక్షతో ఉన్నత విద్యను అభ్యసించి, సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు జీవితం అనుభవించారు. స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర మంత్రివర్గంలో అనేక పదవులు సమర్థవంతంగా నిర్వహించారు” అని తెలిపారు. దళితుల కోసం నిరంతర సేవ అక్రమ మతమార్పిడిని వ్యతిరేకించిన జగ్జీవన్ రామ్, దళితుల కోసం అనేక దేవాలయాలు నిర్మించి, ఆలయ ప్రవేశం కల్పించారు. ఎమర్జెన్సీని వ్యతిరేకించి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జనసంఘ్‌లో చేరి ఉపప్రధాన పదవిని అధిరోహించారు. దేశానికి అంకితమైన ఆయన సేవలను గుర్తించి భారత రత్న ఇవ్వాలని ఎస్సీఆర్పిఎస్ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్పిఎస్ రాష్ట్ర మేధావి కాటికె నర్సింహా, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి వద్ది నిరంజన్, మండల కన్వీనర్ యాచారం యాదయ్య, కంబాలపల్లి దశరథం, మీసాల యాదయ్య, మల్లేష్, జంగయ్య, ఇంజమూరి నర్సింహా, ఉప్పుల కృష్ణయ్య, టోన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**దుండిగల్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్ కార్యాలయంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీ సభ్యులు, సంఘ ప్రతినిధులు ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ ప్రాంతాల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. వాటిపై ఎమ్మెల్సీ రాజు సానుకూలంగా స్పందిస్తూ, “ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తాను” అని హామీ ఇచ్చారు.

**గ్రీన్ హిల్స్ కాలనీ ప్రతినిధుల వినతి**
అదే విధంగా బహదూర్‌పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీని కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, తమ కాలనీలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ పద్మారావు, వెంకటేష్ గౌడ్, జహంగీర్, షేక్ అమీన్, కస్తూరి అమర్నాథ్, దామోదర్,నర్రా రాజు , రఘుపతి రెడ్డి , రాజశేఖర్, శ్రీనివాస్, సుధాకర్, నరేష్, రాములు, నరసింహారెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం సందర్భంగా పానకం పంపిణీ

● ఆమనగల్లు ముస్లిం నవ్ జవాన్ కమిటీ సేవా కార్యక్రమం



**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని పీర్ల పండుగ ముగింపు సందర్భంగా ఆదివారం సాయంత్రం బస్టాండ్ చౌరస్తాలో ముస్లింలు ప్రజలకు పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ముస్లిం నవ్ జవాన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, “ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగాలకు గుర్తుగా మొహర్రం పండుగను నిర్వహిస్తున్నాం. ఆయన ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాం” అని తెలిపారు.

# చెన్నూరులో మంత్రి వివేక్ ప్రత్యేక పూజలు



**చెన్నూరు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి చెన్నూరులోని మదన పోచమ్మ ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రజలందరికీ తొలి ఏకాదశి మరియు మొహరంను శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దేవుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలి. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి, పాడిపంటలు పండాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.

**రాష్ట్ర అభివృద్ధిపై మంత్రి వ్యాఖ్యలు**
"తొలి ఏకాదశి పండగల శుభారంభానికి ప్రతీక. ఒకప్పుడు అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణను అన్ని రంగాల్లో ముందుండే రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను నిష్టతో అమలు చేస్తోంది" అని మంత్రి వివేక్ పేర్కొన్నారు.

# మంత్రి అడ్లూరికి ఘన సన్మానం

● ధర్మారం మార్కెట్ యార్డులో గురుకులాల కాంట్రాక్ట్ అసోసియేషన్ కార్యక్రమం



**ధర్మారం, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో తెలంగాణ గురుకులాల కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, సంఘ సభ్యుల అభినందనలు స్వీకరించారు.

**కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై చర్చ**
ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగ భద్రత, జీతాల పెంపు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి స్పందిస్తూ, "ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉంది. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

# డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

● రాజన్న సిరిసిల్ల బీజేపీ జిల్లా కార్యాలయంలో కార్యక్రమం





**సిరిసిల్ల, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా" అనే నినాదంతో దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహానేత డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దు కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి రాజాసింగ్, నవీన్ యాదవ్, గరిపెల్లి ప్రభాకర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వైశాలి, రాష్ట్ర, జిల్లా, పట్టణ బీజేపీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరవెల్లిలో పల్లె దవాఖాన ప్రారంభం


● వికలాంగ విద్యార్థికి మంత్రి చేతుల మీదుగా స్కూటీ అందజేత



**పెగడపల్లి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జగిత్యాల జిల్లా ఆరవెల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో పల్లె దవాఖాన భవనాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత పర్యటనలో వికలాంగ విద్యార్థి మనోజ్ స్కూటీ అవసరం గురించి విన్నవించగా, మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ మేరకు అరవెల్లి వద్ద స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా మనోజ్ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

● 59వ డివిజన్ సుష్మా స్వరాజ్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహణ



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ జాతీయ పిలుపు మేరకు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా 59వ (న్యూ 63) డివిజన్ సుష్మా స్వరాజ్ చౌరస్తాలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ రెడ్డెడ్డి శ్రీనివాస్ (బాలు) ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథులుగా వెస్ట్ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 163వ పోలింగ్ బూత్ అధ్యక్షులు పబ్బల్ల ఆంజనేయులు, 166వ బూత్ అధ్యక్షులు దయ్యాల కరుణాకర్, బీజేపీ నాయకులు దయ్యాల అశోక్ కుమార్, వోల్లెం సంజీవ్ కుమార్, సాయి చరణ్, దయ్యాల సంజీవ్ కుమార్, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో మంత్రి వివేక్ పర్యటన

● ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**చెన్నూరు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి చెన్నూరు నియోజకవర్గంలో విస్తృత పర్యటన నిర్వహించారు. కోటపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ, ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం చేశారు. మంత్రి మాట్లాడుతూ, "చెన్నూరులో 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, రైతు భరోసా నిధులు అమలులో ఉన్నాయి. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో ఘనంగా ముఖర్జీ జయంతి



**హుజూరాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. "దేశం కోసం జీవించి, అమరుడైన మహానేత" అని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి ప్రభాకర్, బోరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, యాంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, అంకటి వాసు, సబ్బని రమేష్, గంట సంపత్, గుడిపాటి కొండల్ రెడ్డి, మోలుగురి అపర్ణ, పర్థం రాము, పార్థం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

చెట్టు = అమ్మ,
చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

చెత్త ఎలా రోగంగా మారుతుంది:
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# వరంగల్ పశ్చిమలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ


● అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే నాయిని



**వరంగల్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
52వ డివిజన్ బంజారా కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "3500 ఇళ్లు మంజూరు అయ్యాయి. అర్హుల ఎంపికలో పారదర్శకత పాటించాలి. దళారుల మాటలు నమ్మవద్దు" అని సూచించారు. ప్రతిపక్షాల విమర్శలు ప్రజలు తిప్పి కొడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంక సరళ, నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ యాదవ్, సుగుణాకర్ రెడ్డి, బాలు నాయక్, రాములు, దేవేందర్ రెడ్డి, మోహన్ నాయక్, వీరు, సాయి, కాలనీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

● బ్రిడ్జి, చెరువు, రోడ్డు అభివృద్ధిపై అధికారులకు ఆదేశాలు



**హుస్నాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృత పర్యటన నిర్వహించారు. పందిల్ల జాతీయ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించి, వర్షాకాలం నేపథ్యంలో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత వర్షాకాలంలో తలెత్తిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ప్రజలతో చాయ్, సమస్యలపై చర్చ**
మల్లె చెట్టు చౌరస్తా మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ప్రజలతో కలిసి చాయ్ తాగుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**ఎల్లమ్మ చెరువు, రామవరం రోడ్డు పరిశీలన**
ఎల్లమ్మ చెరువును సందర్శించి, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం హుస్నాబాద్%–%రామవరం రోడ్డు పరిశీలించి, రోడ్డు అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

# జూనోసిస్ డే సందర్భంగా యాంటీ రేబిస్ టీకాల పంపిణీ

● లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుక్కలకు ఉచిత టీకాలు



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రామడుగు మండలం గోపాలరావుపేట, రేకుర్తి శాతవాహన కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది. లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ, "జంతువుల నుండి సంక్రమించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి. కుక్క కరిచినప్పుడు రేబిస్ నివారణకు టీకాలు తప్పనిసరి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్ పాశం నర్సింహారెడ్డి, లయన్ మానువాడ శంకర్, లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, లయన్ చిలుపూరి రాములు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

● ఆర్ఆర్ కరాటే అకాడమీ విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆదివారం నిర్వహించిన ఆర్ఆర్ కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి కలర్ బెల్ట్‌లు, బ్లాక్ బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందుకున్నారు. కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకాన్ ఇండియా ప్రతినిధి గడియారం గణేష్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో 85 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కోచ్ గౌరు రాజిరెడ్డి, డీ మాలతి, జాతీయ క్రీడాకారిణి యం సంజన, సీనియర్ బ్లాక్ బెల్ట్ విద్యార్థులు నిర్వహణలో భాగస్వామ్యం అయ్యారు.

# కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకు పార్టీ న్యాయం చేయాలి

● రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు



**దిల్సుఖ్నగర్, జూలై 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ పార్టీలో కరుడు గట్టిన కార్యకర్తలుగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులకు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి, వక్కలంక శ్రీనివాసరావు కోరారు. ఆదివారం నాడు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి మహేశ్వరం, ఎల్బీనగర్ నియోజకవర్గాల అబ్జర్వర్ ను వక్కలంక శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ మారకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉండి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజాక్షేత్రంలో పనిచేసిన కార్యకర్తకు న్యాయం చేయాలని ముఖ్యంగా అతి తక్కువ సంఖ్యలో ఉన్న బ్రాహ్మణ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఇందుకు శివసేనారెడ్డి సానుకూలంగా స్పందించి ఇట్టి విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీలో నిరంతరాయంగా పనిచేస్తున్న కార్యకర్తలకు, నాయకులకు పదవులు వచ్చే విధంగా వారిని తృప్తిపరిచే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వక్కలంక శ్రీనివాసరావు తో పాటు యువజన నాయకులు స్వరూప్ రాజు పాల్గొన్నారు.

## బీసీ ఐక్యవేదిక సమావేశానికి హాజరైన తల్లోజు ఆచారి



**హైదరాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఖైరతాబాద్ మోడరన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీసీల సమస్యలు, అభివృద్ధి దిశలో చర్యలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో వకుళాభరణం కృష్ణమోహన్, బండారు విజయలక్ష్మి, వినోద్ కుమార్, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'రక్షణ' లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం

● సమాజ శ్రేయస్సు కోసం సందేశాత్మక చిత్రాలు నిర్మించాలి: ఏసీపీ మడత రమేష్



**మంథని, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ లైఫ్ సినిమా ఛానల్ ఆధ్వర్యంలో రూపొందుతున్న 'రక్షణ' లఘు చిత్రం షూటింగ్‌ను ఏసీపీ మడత రమేష్ ప్రారంభించారు. "విప్లవం, రౌడీయిజం, చదువు వంటి అంశాలపై యువత సందేశాత్మక చిత్రాలు నిర్మించాలి" అని సూచించారు. ఈ చిత్రంలో సంటి రమాకాంత్, దామర రాజేష్, స్వరూప రాణి, నిక్కత్, చైతన్య రాణి, సిరిశెట్టి తిరుపతి గౌడ్ తదితరులు నటిస్తున్నారు. దామర శంకర్, దయానంద్ గాంధీ, మ్యాజిక్ రాజా, వంగ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి మర్రి నిరంజన్ రెడ్డి






**ఇబ్రహీంపట్నం, జూలై 06(నీలగిరి ఎక్స్ ప్రెస్)** యువత స్వయంకృషితో ఎదగాలనీ టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంచాల మండల కేంద్రంలో లింగంపల్లి గ్రామానికి చెందిన బూర శివ గౌడ్ మన ఫాస్ట్ ఫుడ్ మరియు బిర్యాని సెంటర్ ను టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసంద్భంగా బూర శివ గౌడ్ కుటుంబ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి నీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మన ఫాస్ట్ ఫుడ్ మరియు బిర్యాని సెంటర్ ప్రారంభం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి శివ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.... జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరు ఏదో ఒక పని చేయాలన్నారు. ఉద్యోగం రాలేదని, ఏ పని చేయలేనంటూ ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలని సూచించారు. తాను ఉపాధి పొందడమే కాకుండా మరి కొందరికి ఉపాధి చూపిస్తున్న శివ గౌడ్ ను అభినందించారు. పరిశుభ్రత పాటించి నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు కస్టమర్లకు అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, సదానందం, ప్రదీప్ రెడ్డి, మూర్తి, ఐలేష్ యాదవ్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, బాలరాజ్, ధనరాజ్, చరణ్, భరత్, మధు మరియు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు ఘన సన్మానం

● ప్రజా సమస్యల కోసం శ్రమించేది పాత్రికేయులే: దాసరి రామస్వామి




**మంథని, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కమాన్‌పూర్ ప్రెస్ క్లబ్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులు జబ్బార్ ఖాన్, గాదె బాలయ్యలకు ఘన సన్మానం నిర్వహించారు. "ప్రజా సమస్యల కోసం నిరంతరం శ్రమించేది పాత్రికేయులే" అని మానవ వికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి రామస్వామి పేర్కొన్నారు.

**జర్నలిజం సేవలపై ప్రశంసలు**

"జర్నలిజం వృత్తి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సామాన్యులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుంది. జబ్బార్ ఖాన్ 30 ఏళ్లుగా ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేస్తూ సేవలందిస్తున్నారు" అని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బండ సాయి శంకర్, ఆరేపల్లి శంకర్, సామ్రాట్ రాజేష్, దాసరి రామస్వామి, అంబటి కనకయ్య, డాన్స్ మాస్టర్ దేవ, కాసరవి సదయ్య, లక్ష్మణ్ నర్సింగరావు, మ్యాజిక్ శశి, సంచు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం


● జవహర్ నెహ్రూ స్టేడియంలో ఎమ్మెల్యే నాయిని చేతుల మీదుగా ప్రారంభం




**హనుమకొండ, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జవహర్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్టేట్ లెవల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశానికి వెన్నుముక నేటి క్రీడాకారులు. క్రీడల్లో విజయం కోసం దృఢ సంకల్పం, శ్రమ, క్రమశిక్షణ అవసరం. ఓటమికి భయపడకుండా ముందుకు సాగాలి" అని సూచించారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతులు, శిక్షణ కేంద్రాలు, కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది అన్నారు.ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లు వేదికపై అభినందనలు, జ్ఞాపికలు అందుకున్నారు.

# కరీంనగర్ రథయాత్రలో బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

● హిందువుల ఐక్యతే రక్ష – పెహల్గాం ఘటనపై స్పందన



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద నిర్వహించిన శ్రీ జగన్నాథ్ రథయాత్రలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, గుగ్గిళ్ల రమేశ్, బసవ లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి జగన్నాథ స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "పెహల్గాం ఘటన తరువాత హిందువుల ఆలోచనల్లో మార్పు వచ్చింది. ఒకే ఓటు బ్యాంకుగా మారి సంఘటిత శక్తిగా నిలబడితేనే హిందువులకు రక్ష" అని పేర్కొన్నారు. "జగన్నాథ్ రథయాత్ర భక్తి హోరుతో అద్భుతంగా సాగుతోంది. కరీంనగర్‌లో ఆలయ నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భజనలతో, కీర్తనలతో భక్తి శ్రద్ధలతో యాత్ర కొనసాగింది.

# వేములవాడలో ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు



**వేములవాడ, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీజేపీ రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ 65వ జన్మదిన వేడుకలు వేములవాడ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజన్న గుడిలో 65 కొడెలతో ప్రత్యేక పూజలు, 65 కిలోల భారీ కేక్ కటింగ్, అంబేద్కర్ విగ్రహం వద్ద 300 మందికి అన్నదానం, 20 మంది పాల్గొన్న రక్తదాన శిబిరం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కల్వకుర్తి అభివృద్ధికి కృషి చేస్తా: ఎంపీ మల్లు రవి



**వెల్దండ, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి మాట్లాడుతూ, "కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో సమగ్ర ప్రణాళిక రూపొందిస్తాం. గత ప్రభుత్వంలో నోచుకోని అభివృద్ధిని ఇప్పుడు సాధిస్తాం" అని తెలిపారు. ఈ సమావేశంలో మోతీలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, తక్కళ్ళపల్లి శేఖర్, పుల్లయ్య తదితరులు పాల్గొని సంక్షేమ పథకాలపై ఎంపీతో చర్చ జరిపారు.

# "పచ్చల హారంగా సింగరేణి కోల్ బెల్ట్"

●వన మహోత్సవంలో 45 లక్షల మొక్కల లక్ష్యం
●500 మొక్కలు స్వయంగా నాటిన సీఎండీ బలరాం నాయక్



**మంథని, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు "ప్రతి అడుగు – పచ్చదనం" నినాదంతో సింగరేణి బొగ్గు పరిశ్రమ ముందుకు సాగుతోంది. గోదావరిఖని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్–5 వద్ద వన మహోత్సవ కార్యక్రమాన్ని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ ఏడాది 680 హెక్టార్లలో 45 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. 36 మినీ ఫారెస్ట్‌లు, 70 చెరువులు నిర్మించి పచ్చదనం, నీటి సరఫరా కల్పించడంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. 7 కోట్ల మొక్కలు నాటిన ఘనత సింగరేణికే చెందుతుంది" అని తెలిపారు.

**ఒక్కరోజులో 500 మొక్కలు నాటిన చైర్మన్**


వన మహోత్సవంలో 1000 మొక్కలు నాటగా, వాటిలో 500 మొక్కలు స్వయంగా బలరాం నాయక్ నాటారు. ఇప్పటివరకు 19500 మొక్కలు ఆయన స్వయంగా నాటినట్లు వెల్లడించారు. గని మైసమ్మ తల్లికి పూజలు, ఎన్‌సీసీ గౌరవ వందనం కార్యక్రమాలు కూడా నిర్వహించారు.


**పాల్గొన్నవారు**

ఈ కార్యక్రమంలో రామగుండం ఏరియా జీఎం డి.లలిత్ కుమార్, సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, సంఘ నాయకులు, విభాగాధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచాల మండలంలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

●జాతీయ ఐక్యతకు పాటుపడిన మహానేతకు ఘన నివాళి





**మంచాల, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయవాద నేత, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని మంచాల మండల బీజేపీ కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు నూకం విజయ్ (రాజు) ఆధ్వర్యంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన త్యాగాలను స్మరించారు. ఈ కార్యక్రమంలో గొగిరెడ్డి లచ్చిరెడ్డి, వింజమూరి వెంకట్ రెడ్డి, దన్నే భాషయ్య, పాండాల జంగయ్య గౌడ్, మెండు వెంకట్ రెడ్డి, చివిరల పాండు, పోలమోని బిక్షపతి, పూర్ణచంద్ గౌడ్, కొత్తపల్లి శేఖర్ గౌడ్, శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ నుంచి హైదరాబాద్‌కు కొత్త బస్ సర్వీసులు

●ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన మంత్రి డా. వివేక్



**చెన్నూర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ కార్మిక ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి చెన్నూర్ పట్టణంలోని కొత్త బస్ స్టాండ్‌లో 5 కొత్త బస్ సర్వీసులను ప్రారంభించారు. ఈ సర్వీసులు హైదరాబాద్, మంచిర్యాల, రామగుండం, కరీంనగర్, జగిత్యాల తదితర ప్రాంతాలకు సులభమైన రవాణా సౌకర్యం కల్పించనున్నాయి. "ప్రాంతీయ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆర్టీసీ సేవలు విస్తృతం చేస్తూ ప్రజల ప్రయాణ అవసరాలు తీర్చే దిశగా ముందుకు సాగుతున్నాం" అని మంత్రి వివేక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు, గ్రామస్థాయి నాయకులు, పౌరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# బాబూ జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళి

●39వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలో అంబేద్కర్ యువజన సంఘం కార్యక్రమం



**మిర్యాలగూడ, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత తొలి ఉపప్రధాని, కార్మిక నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సేవలను స్మరించుకున్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం మాదిగ మాట్లాడుతూ, "జగ్జీవన్ రామ్‌గారు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, మచ్చలేని రాజకీయ నాయకుడు. చిన్నతనంలోనే అంటరానితనం, సామాజిక వివక్షను ఎదుర్కొని, దళితుల సమానత్వం కోసం 1935లో ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారు" అని తెలిపారు.

**రాజకీయ జీవితంలో విశేష కృషి**

1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై, 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రక్షణ, వ్యవసాయం, సమాచార, ప్రసార శాఖలు నిర్వహిస్తూ, ఇండో–పాక్ యుద్ధంలో రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారు. దళితుల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు.

**కార్యక్రమంలో పాల్గొన్నవారు**

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, బిఆర్ఎస్ నాయకులు దైద వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు ఖాజా, సత్య హరిశ్చంద్ర అధ్యక్షులు పెద్ద ఎల్లయ్య, విహెచ్పిఎస్ నాయకుడు కనక శ్రీను, దైద వెంకటేష్, పోలేపాక సురేందర్, దైద గోపి, దైద సైదులు, అవిరెండ్ల సందీప్ కుమార్, బొల్లంపల్లి వెంకన్న, దైద శ్రీకాంత్, ఉబ్బపల్లి రాజు, షేక్ రుహిద్, దైద శరత్ కుమార్, కందికంటి రాజశేఖర్, దైద సాయినాథ్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, కత్తుల అవినాష్, కత్తుల సైదులు, పాల్వాయి క్రాంతి, కోట రాజు, దైద రవికిషోర్, కొత్తపల్లి మనీ తదితరులు పాల్గొన్నారు.

# అమీర్ పేట్ గ్రామంలో మొహరం వేడుకలలో పాల్గొన్న సిహెచ్ యాదయ్య



**మహేశ్వరం,జులై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో.. సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ... శాంతి, సహనం, త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందని అన్నారు. ముహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని గుర్తుచేసే సందర్భంగా భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు. మొహర్రం హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని మొహరం పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది మొహరం పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాల్గొనడం జరిగింది అమీర్జాన్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య కి సన్మానం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ , జలలుద్దీన్, హెచ్ పోలీస్ పటేల్, వాజీదో పటేల్,తొంట సంతోష్,దయాకర్, బీర్ల ప్రశాంత్, సిహెచ్ బాలు అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో మొహరం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

●రూ. 4 లక్షలతో మత సమరస్యానికి ప్రతీకగా సేవలు అందించిన బట్టు శ్రీనివాస్ ముదిరాజ్



**యాచారం, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మత సమరస్యానికి ప్రతీకగా మొహరం పండుగ వేడుకలు యాచారం మండలంలో ఘనంగా నిర్వహించారు. హసన్, హుస్సేన్ పీర్ల సవారి భక్తిశ్రద్ధలతో సాగగా, కాంగ్రెస్ పార్టీ నేత బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ. 4 లక్షలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**భక్తి శ్రద్ధలతో పీర్ల పండుగ**

హిందూ–ముస్లిం తేడాలేకుండా భక్తులు దట్టీలు, మలీజా, మటికలతో ఫాతెహాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలైబలై ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు సందడి చేశాయి. పీర్లను బావిలో నిమజ్జనం చేయడంతో వారం రోజుల పండుగ ముగిసింది.

**శ్రీనివాస్ ముదిరాజ్ హామీ**

"రాబోయే ఏడాది రేకుల షెడ్డును స్లాబ్‌తో నిర్మించి పీర్ల వేడుకలు మరింత ఘనంగా నిర్వహిస్తాం" అని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజు జంగయ్య, కప్పాటి యాదయ్య, మారగొని సత్తయ్య, బట్టు యాదయ్య, చెల్లి దేవేందర్, కప్పటి వెంకటేష్, దేరంగుల గండయ్య, దాసరి సాంబయ్య, చిన్నోళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

–కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు



**కల్వకుర్తి, జూలై 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక విధానాల వ్యతిరేకంగా ఈ నెల 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందనిజిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు అన్నారు కల్వకుర్తి లోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...శ్రమశక్తిని కార్పొరేట్లకు అధిక లాభాలు చేకూర్చే విధంగా మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తూ శ్రమ దోపిడీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందని ఆయన తెలిపారు మే డే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తి పలికి తెలంగాణ ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని చట్టబద్ధత చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడాని కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన తెలియజేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన రైతులకు కూలీలకు శ్రామికులకు అసంఘటిత కార్మికులకు త్రీ వ నష్టం చేస్తుందని దీనిని వ్యతిరేకిస్తూ సామాజిక శక్తులు మేధావులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కెవిపిఎస్ విజ్ఞప్తి చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్ డివిజన్ నాయకులు చెన్నకేశవులు కురుమయ్య చింత రవి రాములు ప్రజానాట్యమండలి జిల్లా బొల్లె జగన్ , చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు మొహరం పండుగ శుభాకాంక్షలు

●గుండెమోని అంజయ్య




**మహేశ్వరం,జులై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో..మొరం పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ పండుగలో పాల్గొన్న గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు గుండెమోని అంజయ్య ముదిరాజ్ మరియు మండల్ సీనియర్ నాయకులు కేజే ప్రసాద్ మరియు గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షఫీ జాన్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు అమీర్పేట్ ఏ రాజేందర్ పాల్గొనడం జరిగింది.

# వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రెడ్డి పర్యటన

● వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



**వనపర్తి జులై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి నియోజకవర్గం లో ఈనెల 7న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.వనపర్తి పట్టణ సమీపంలో రాజపేట గ్రామ శివారు తన స్కూల్ పాఠశాల ఎదురుగా రూ.3.50 కోట్లతో నిర్మిస్తున్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని, ఆ తర్వాత ఉదయం 11 గంటలకు వనపర్తి పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో 40 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న మైంటెనెన్స్ పనులను ప్రారంభిస్తారు.12 గంటలకు గోపాల్పేట మండలం బుద్ధారం గండిలోని మాత్మ గాంధీ గురుకుల పాఠశాల గురుకుల పాఠశాలలో రూ. 13.50 లక్షలతో నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభిస్తారు. అదేవిధంగా మధ్యాహ్నం 1:00 గంటలకు గోపాల్పేట మండలం లోని నాగపూర్ గ్రామంలో రూ. 22 లక్షల (పిఏసిఎస్ నిధుల నుంచి) నిర్మించిన సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 1 :30 గంటలకు రేవల్లి మండల కేంద్రంలో రూ. 38 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్ నిధులు) సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ భవనం ప్రారంభోత్సవం ఉంటుందని,కావున ఇట్టి కార్యక్రమాలకు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ లు, జిల్లా గ్రంథాలయాల అధ్యక్షులు, పిసిసి సభ్యులు,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యురాలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఎన్ ఎస్ యు ఐ సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ఆ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు.

## వనపర్తి పట్టణ కుమ్మరి శాలివాహన సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేష్..!!



**వనపర్తి,జులై 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి పట్టణ కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు శనివారంరోజు నూతన కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగింది. శాలివాన సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేష్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సూగురు శీను, కోశాధికారి గా గుణగంటి స్వామి, నరసింహ,ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి తిరుపతయ్య,శీను సిద్దేశ్వరం,గౌరవ అధ్యక్షులుగా బొంబాయి కొండన్న,గౌరవ సలహాదారులు బొడ్డుపల్లి కొండన్న,సూగురు వెంకటయ్య,సూగురు రాము, బొడ్డుపల్లి పరుశు రాం,సూగురు రామస్వామి,గుణగంటి తిరుపతయ్య,నియమించారు.శాలివాన సంఘంసభ్యులు నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ కిశాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ,శాలివాహన సంఘం అధ్యక్షులుగా నియమించినందుకు,మొదటగా సంఘం సభ్యులందరికీ “తొలి ఏకాదశి”శుభాకాంక్షలు తెలుపుతూ,సంఘం నియమ నిబంధనలు కట్టుబడి ఉంటూ, భవిష్యత్తులో శాలివాన సంఘాన్ని అభివృద్ధి పరుస్తూ ముందుకు తీసుకెళ్లే విధంగా పనిచేస్తానని అన్నారు.

# మియాపూర్ లో అట్టేపల్లి రామ ప్రభు ఆధ్వర్యంలో అట్టహాసంగా వన భోజనాలు...





●హాజరైన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు

**మియాపూర్, జూలై 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మియాపూర్ లోని బి కే ఎంక్లేవ్ లో మున్నూరు కాపు వన భోజనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. అట్టేపల్లి కుటుంబం ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బంధువులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి కుశల ప్రశ్నలు వేసుకున్నారు. అనంతరం సర్దార్ పటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ దివంగత అట్టేపల్లి లక్ష్మీ నారాయణ ఆశీస్సుల మేరకు ఈ వనభోజనాల కార్యక్రమాన్ని గత ఐదు సంవత్సరాలుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అట్టేపల్లి కుటుంబ సభ్యులు ప్రతి ఏడాది నిర్వహించే వనభోజనాల కార్యక్రమానికి హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, వరంగల్, మెదక్, కొత్తగూడెం తదితర జిల్లాల నుంచి మున్నూరు కాపు కుల బంధువులు హాజరై పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రముఖ సంఘ సేవకులు అట్టేపల్లి రామ ప్రభు మాట్లాడుతూ కుల బంధువులు, కుటుంబ సభ్యులు ఎప్పుడు కలిసి ఉండాలన్న దివంగత అట్టేపల్లి లక్ష్మీనారాయణ ఆశయం మేరకే వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి ఏడాది ఆషాడ మాసంలో ఈ వనబోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా మున్నూరు కాపు సోదరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం హర్షనీయమని రామ ప్రభు అన్నారు. అందరూ కలిసి ఉండాలి అందులో మనం ఉండాలి అని అభిలసించిన దివంగత అట్టేపల్లి లక్ష్మీనారాయణ ఆశయాన్ని తరతరాలకు గుర్తుండేలా వనభోజన కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని అట్టేపల్లి రామ ప్రభు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తమరావు తో పాటు, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్ మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు గాలి అనిల్ పటేల్, రౌతు కనకయ్య పటేల్, తూడి ప్రవీణ్ పటేల్, పెన్ సభ్యులు డాక్టర్ కేఎల్ఎన్ పటేల్, బేతి శ్రీధర్ పటేల్, మహాసభ మాజీ అధ్యక్షులు కాసెట్టి ఆనంద్ కుమార్ పటేల్, మహిళా నాయకురాలు ఆకుల సంధ్య రాణి మరియు అట్టేపల్లి కుటుంబ సభ్యులు రామ ప్రభు పటేల్ తో పాటు, పోగుల కమలాకర్ పటేల్, పురుషోత్తం పటేల్, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, శ్రీహరి, ప్రశాంత్, దయాకర్ మరియు నాగిశెట్టి ప్రసాద్, కరుణాకర్, మున్నూరు కాపు సంఘం కో ఆర్డినేటర్లు పర్వత సతీష్ కుమార్ పటేల్, మంగళారపు లక్ష్మణ్ పటేల్, ఈసంపల్లి వెంకన్న పటేల్, ఉప్పు సత్యనారాయణ పటేల్ తదితరులు హాజరు కాగా అట్టేపల్లి కుటుంబ సభ్యులు వారు బంధువులు, మున్నూరు కాపు కుల బంధువులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కేపల్లి వెంకటేశ్వర్లు 76 సంవత్సరాల వయసులో ఆలపించిన పౌరాణిక పాటలు వారి సోదరుల, శ్రీరాములు, కాంతయ్య యువ నాయకుడు రామ ప్రభు ఆలపించిన రంగస్థలం గేయాలు వనభోజనానికి వచ్చిన వారిని ఉర్రూతలూగించాయి.

# మనోహరాబాద్‌లో ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి



**మనోహరాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** “ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు, రెండు చట్టాలు చెల్లవు” అని నినదించిన జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు, మొక్కల నాటింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్, కరాటే మల్లేష్ ముదిరాజ్, వెంకటోళ్ల సాయి కిరణ్ గౌడ్, పురం మహేష్ ముదిరాజ్, కొల్తూరి నరేష్ గౌడ్, కుంట మహేష్ ముదిరాజ్, ముయ్యడి కిరణ్ కుమార్, చర్లపల్లి రాజేష్ గౌడ్, సందా శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ యాదవ్, చాపల విజయ్ ముదిరాజ్, ఇరక్క గోపాల్, వడ్డేపల్లి ఆంజనేయులు, మంచి గిరీష్, రచ్చ శ్రీకాంత్, నాగు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్యామాప్రసాద్ ఆశయాలను అమలుచేస్తున్న మోదీ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

శ్యామా ప్రసాద్ ముఖర్జీ పరితపిస్తే మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా పేరుతో దేశం స్వయం సమృద్ధి సాధించేలా ఆచరణలోకి తీసుకొచ్చిన మహనీయుడు నరేంద్రమోదీ అని తెలిపారు. “దేశ విభజన సమయంలో అనుకోని పరిస్థితుల్లో మాతృభూమికి తిరిగి వస్తే పౌరసత్వ సవరణ బిల్లును తీసుకొచ్చిన ప్రభుత్వం నరేంద్రమోదీదే....శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాల మేరకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే”అని కొనియాడారు.

శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక నేతలతో కలిసి ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దేశం కోసం, పార్టీ కోసం ముఖర్జీ చేసిన త్యాగాలను కొనియాడుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.. ఆ ప్రకటనలోని ముఖ్యాంశాలు...

భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత



శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే. కాశ్మీర్ వెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పర్మిట్ కార్డు తప్పనిసరి చేస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ ‘ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా’ అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. ఆనాడు అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ ముఖర్జీని పరామర్శించాలని సోయి లేకుండా వెళ్లిపోయారు. ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం. స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్ధం చేసుకోవచ్చు. ఆనాడు పార్లమెంట్ లో నెహ్రూ మాట్లాడుతూ ‘నీ పార్టీ ఎంత? నువ్వెంత? నీ పార్టీని మొత్తం నాశనం చేస్తా’నని చెబితే.... అందుకు ప్రతిగా నా పార్టీని నాశనం చేయడం సంగతి తరువాత...“నాశనం చేస్తాననే మీ ఆలోచననే నాశనం చేస్తా”నంటూ ధీటుగా బదులిచ్చిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ. భారతదేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని ఆకాంక్షించిన దూరదృష్టి కలిగిన నాయకుడు. ఆ మహనీయుడి ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందిస్తున్న ఘనమైన నివాళి అని పేర్కొన్నారు.